



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 22, మే, 2025




### సీతారామ నీటి మల్లింపులో

# నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి

- పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం
- ప్రత్యేక ప్రణాళికతో గ్రామీణ రహదారుల అనుసంధానం
- అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పక్కాగా 'పక్కా'ఇల్లు మంజూరికి కృషి
- రాజీవ్ యువ వికాసంలో పథకం అమలులో వివక్షఉండబోదు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

2లో

**పాల్వంచ రూరల్లో రూ: 4.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా రైతాంగ సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా, ఈ ప్రాంత రైతులకు ఈ జిల్లా నీటి వనరు ఉపయోగపడేలా సీతారామ ప్రాజెక్టు, కాల్వల నిర్మాణం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలు పరిధిలో రూ 4.49 కోట్ల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నాటి పాలకులు అనాలోచిత నిర్ణయాలతో గోదావరి జలాలు ఈ జిల్లా ప్రజలకు అందకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీటిని అందించాలని ప్రత్యేకంగా కొత్తగూడెం నియోజకవర్గానికి అధిక సాగునీటిని అందించాలన్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఈ జిల్లా రైతులకు నీరు అందించేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.

## రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో కంప్యూటరైజేషన్, టెలీ కమ్యూనికేషన్స్ విప్లవానికి ఆద్యులని, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని.. ఆ మహనీయుడి సేవలను గుర్తు చేసుకున్నారు.





## ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

- అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి
- పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు
- వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

7లో



## సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయండి

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

3లో

చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక సందర్శన



## టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి అగ్రస్థానం

టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో షాహిస్తా 117 మార్కులతో రాష్ట్ర స్థాయి 26 వ ర్యాంక్, దీప్తి 104 మార్కులతో 43 వ ర్యాంక్ , హమ్సిక 111మార్కులతో 44 వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్, మాన్విత 93మార్కులతో 313 వ ర్యాంక్ సాధించారు.

2లో

సూర్య
www.suryaa.com
గురువారం 22, మే, 2025

# సీతారామ నీటి మళ్లింపులో నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి



గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గల్లీకి రహదారులు డ్రైన్ల నిర్మాణానికి పక్కా ప్రణాళికతో నిధులు వెచ్చిస్తున్నామని, అతి త్వరలోనే చిన్న చిన్న గల్లి రోడ్లను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఈ రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వై ఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరావు ఉపేందర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల డిఈ లు, ఏఈ లు, అధికారులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా తిరంగా జెండా ర్యాలీ



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాంలో భారత సందర్శకులను అతి కిరాతకంగా హత్య చేసిన టెర్రరిస్టులపై భారత సైన్యం విజయం సాధించడం పట్ల ఇల్లందు పట్టణంలో తిరంగా ర్యాలీని బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. భారత భద్రత దళాల వెంట తాము ఉంటామని, దేశ రక్షణ అందరి బాధ్యత అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. గోవింద్ సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ కొత్త బస్టాండ్, పాత బస్టాండ్, జగదంబ సెంటర్ ల మీదుగా కొనసాగింది. మువ్వన్నెల జండాలతో పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో భారతీయ జనతా పార్టీ నాయకులు గోపికృష్ణ, నాళ్ల సోమసుందర్, మహిళా సంఘం ఇల్లందు పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, జీ.రాందాస్ నాయక్, శివకుమార్ కండెల్వాల్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో త్రివేణి అగ్రస్థానం




మొదటి పేజీ తరువాయి

ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని, ఇది ప్రతి రిజల్ట్ లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగిస్తూ నిరూపిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పనిచేస్తున్న తెలంగాణ ఆయిల్ ఫేడ్ సంస్థ

**తప్పుడు ప్రచారం చేయిస్తున్న ప్రైవేట్ కంపెనీలు**

**ఆయిల్ ఫామ్ పై తప్పుడు ప్రచారం మానుకోండి**

**సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప**

**తెలంగాణ ఆయిల్ ఫామ్ మంచి మొక్కలనే పంపిణీ చేస్తుంది**

**ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు**

**ప్రైవేటు సంస్థల చెప్పుడు మాటలు వినకండి**

**మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం**



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) –** పారదర్శకంగా పనిచేస్తున్న తెలంగాణ ఆయిల్ ఫేడ్ సంస్థ పై ప్రైవేట్ కంపెనీలు తప్పుడు ప్రచారం చేయిస్తున్నయని సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వైస్ కోయ్యల అచ్యుతరావు పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిష్టాత్మక సంస్థగా ఆయిల్ ఫామ్ రంగంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆయిల్ ఫామ్ రైతుల్ని వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తూ సాగు ప్రక్రియలో మార్గ నిర్దేశం నాణ్యమైన మొలకల పంపిణీ సబ్సిడీతో తాజా పండ్ల గుత్తులకు మార్కెట్ లింకేజీని కల్పించడం రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరించాలని లక్ష్యంతో రైతులకు అత్యధిక ధరలు ప్రోత్సాహాలు సబ్సిడీలు అందిస్తుంది. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫామ్ నెలల్లో నూనె శాతం 19.42 శాతం సాధించింది. దీని ప్రభావం వల్ల రైతులకు అత్యధిక ఆయిల్ ఫామ్ గెలకు ధర పలికింది రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రంతో పలుమార్లు మాట్లాడి నందుకు ఆయిల్ ఫామ్ మద్దతు ధర ప్రస్తుతం 21 వేలకు చేరింది ఇది దేశంలోనే అగ్రస్థానం వచ్చింది ఇది రైతు జీవన ప్రమాణాన్ని పెంచడంలో గణనీయమైన పాత్ర పోషించింది. అయితే ఈ విజయానికి వ్యతిరేకంగా కొన్ని ప్రైవేటు కంపెనీలు తక్కువ ఆయిల్ ఫామ్ గెలలు నూనె శాతం ఓ ఐ ఆర్ తో తక్కువ ధర చెల్లింపు కోసం తప్పుడు ప్రచారాన్ని వ్యాపింప చేస్తున్నారని ఇది సంస్థ ఖ్యాతిని దిగజార్చడమే కాకుండా నిబద్ధత కలిగిన చిన్న సన్న కారు రైతులను నిరుత్సాహ పరుస్తుందని దమ్మపేట ఆయిల్ ఫామ్ రైతులు సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప మాజీ సర్పంచ్ ఆళ్ళ జంగం ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు పేర్కొన్నారు. ప్రత్యేకంగా గిరిజన గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ప్రత్యక్ష లాభాలు అందిస్తుందని దమ్మపేట రైతులు తెలియజేశారు. మా తోటల్లో కూడా కొన్ని పోతు మొక్కలు సహజంగా ఉంటాయి కానీ గత 30 ఏళ్లుగా .థాయిలాండ్. ఇండోనేషియా .మలేషియా .వంటి దేశాల నుండి నమ్మకమైన సరఫరాదారుల నుంచి మొలకలు దిగుమతి చేస్తుంది. దిగుమతి ఈ ప్రక్రియను భారత ప్రభుత్వం వ్యవసాయ శాఖ లోని ఎగ్జిమ్ కమిటీ ప్లాంట్ క్యారం టైన్ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెదవేగి లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పామ్ ఆయిల్ రీసెర్చ్ సెంటర్( ఐ ఐ ఓ పి ఆర్) కేంద్రంలో పర్యవేక్షిస్తున్నారు. ఈ కేంద్రంలో ఆయిల్ఫామ్ విత్తనాలపై ప్రయోగాలు చెద్దా కమిటీ నివేదిక 2006 సిఫార్సుల ప్రకారం నిర్వహించారు. ఆయిల్ ఫామ్ నర్సరీలు ప్రభుత్వ ప్రామాణిక ఆపరేటింగ్ విధానం మేరకు నిర్వహిస్తూ అధికారుల పరిశీలన అనంతరం 12 నెలల తర్వాత విడుదల ఆర్డర్ ద్వారా రైతులకు ఆరోగ్యకరమైన మొలకలు పంపిణీ చేస్తుంది. నాణ్యత ప్రమాణాలు లేని మొలకలను తొలగిస్తూ ఆరోగ్యకరమైన మొలకలే పంపిణీ చేస్తుంది. రైతులకు 2018 19 లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7069 మంది రైతులు 34వేల 720 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను పండిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దాదాపు అన్ని మండలాల్లో పామాయిల్ సాగు పెరిగింది. జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫామ్ ఆయిల్ పంటను కొన్ని దశాబ్దాల కిందనే స్వయంగా సాగు చేస్తూన్న విషయం తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఆయిల్ పంటకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్‌గా రాష్ట్రంలో ఏ జిల్లాకి వెళ్లిన రైతులను ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ప్రచారం చేస్తున్నారు. దీనికి అనుగుణంగా రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కంకణం కట్టుకున్నారు. దమ్మపేట మండలంలో ఒకరిద్దరు రైతులు పది పదిహేను. పోతుమొక్కలు చూపించినప్పటికీ సహజంగా ఒక ఎకరానికి ఐదు పది మొక్కలు పోతు మొక్కలు ప్రతి చేలో ఉండటం సహజమన్నారు.

# భద్రాచలంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతివేడుకలు

## రాజవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ యూత్ నాయకులు...




**భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్ ) :** భారతదేశం అభివృద్ధి, ప్రజా సంక్షేమం రైతును రాజుగా చేయడమే లక్ష్యంగా పనిచేసిన మోహన్నతుడు దేశ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాజీవ్ గాంధీ అని భద్రాద్రి జిల్లా యూత్ నాయకులు చింతిరాల అరుణ్ రాజ్ అన్నారు. భారతరత్న దేశమాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులుచింతి రాల అరుణ్ రాజ్, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు ఎడారి ప్రతీప్,ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా టెంపుల్ రోడ్డు లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అరుణ్ రాజ్ మాట్లాడుతు భారతదేశ అభివృద్ధి దేశ ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు. రాజీవ్ గాంధీ యువ భారత స్వప్నకర్త, దేశం ఐటిఐ విప్లవానికి నాంది పలకడానికి ఆయన చేసినకృషి అమోగమన్నారు. భారతదేశంలో రైతు లు, ప్రజలు సుభిక్షంగా జీవించాలని దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ దేశ ప్రజలు సుభిక్షంగా జీవించాలని తపనతో భారతదేశం కోసం పనిచేసిన మహోన్నతుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలకోసం కాంగ్రెస్ యూత్ బాధ్యతగా ప్రజా సమస్యలపై పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చింతిరాల సుధీర్, భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షులు గాడి విజయ్, భద్రాచలం టౌన్ అధ్యక్షులు ఆకుల వెంకట్, శ్యామ్, సుభా ని,ప్రశాంత్, అరవిందు, నరేష్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించిన ఐఎన్టియుసి నాయకులు



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** దివంగత మాజీ భారత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక జగదంబ సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి ఐఎన్టియుసి నాయకులు గూడ బాబురావు, భోగనంద కిషోర్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన సేవలు దేశ యువతకు ఆదర్శంగా నిలిచారని, ఆనాడు ఆయన మేధాశక్తితో కంప్యూటర్ వ్యవస్థను తీసుకువచ్చారని, దీంతో కోట్లాది యువత ఉపాధి పొందారని అన్నారు. దేశ ప్రజల సుఖశాంతుల కోసం ఇందిరా గాంధీ కుటుంబం తమ ప్రాణాలను ఫలంగా పెట్టారని అన్నారు.

# నేడు ఇల్లందులో హనుమాన్ శోభాయాత్ర



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** అభయాంజనేయ స్వామి వారి హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా నేడు ఇల్లందులో 4:30 నిమిషములకు హనుమాన్ శోభయాత్ర నిర్వహిస్తున్నామని నిర్వాహక బృంద సభ్యులు డీకే శ్రీనివాస్ తెలిపారు. కాబట్టి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జగదాంబ సెంటర్ కు చేరుకొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ కొరారు. అదేవిధంగా ప్రతి హనుమాన్, రామాలయంలో పాంప్లెట్స్ ఇవ్వడం జరిగినదనీ తెలిపారు.

# ఈనెల 25న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు

### కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య(మేజర్న్యూస్) –** ఈనెల 25వ తేదీన భద్రాచలంలో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కార్యక్రమం కరపత్రాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గండులు పల్లి లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బొజ్జా రమేష్ మాట్లాడుతూ భద్రాచలంలో నిర్వహించబోయే రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ సి అద్దంకి దయాకర్ విచ్చేయనున్నారని ఈ క్రమంలోనే ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విచ్చేయనున్న దయాకర్ కు రాజ్యాంగ పరిరక్షణ సదస్సు ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించబడుతుందన్నారు. ఈ దిశలోనే కార్యక్రమానికి అధిక సంఖ్యలో పరిరక్షణ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, ఉద్యమ నేత ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, గిరిజన సంఘం అధ్యక్షులు మడకం రాజేష్, జిల్లా అధ్యక్షులు తోట మల్లు రమణమూర్తి,జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు అలాంటి రమేష్,అల్లాడి రామారావు, గుమ్మల్ల గోపి, తూముపాటి శ్రీను,బోడా రాంబాబు,అల్లాడి చరణ్, అల్లాడి బాబి, తూముపాటి వెంకన్న బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో అల్లదుర్గం రాములు ద్వితీయ వర్ధంతి



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్)–** సిపిఎం పార్టీ ఇల్లందు మాజీ పట్టణ కార్యదర్శి, కార్మిక ఉద్యమ నేత పార్టీ ఉద్యమ విస్తరణకు ఎనలేని కృషి చేసిన అల్లదుర్గం రాములు ద్వితీయ వర్ధంతి సందర్భంగా బుధవారం సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. స్వర్గీయ రాములు చిత్ర పటానికి సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబి, సీనియర్ నాయకులు రాజమౌళి పూలమాల వేసి విప్లవ జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు మాట్లాడుతూ పార్టీ కార్యకర్త అంటే ఇలా ఉండాలని, క్రమశిక్షణగా, నీతి నిజాయితీగ, పలువురికి ఆదర్శంగా నిబద్ధతతొ పనిచేసిన మంచి నేత అని వారు పేర్కొన్నారు.అల్లదుర్గం రాములు సింగరేణి ఉద్యోగిగా అటు కార్మిక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహిస్తూ పార్టీని నిర్మించడంలోను కృషి చేసారని, పార్టీ, ప్రజా సంఘాల పిలుపులను జయప్రదం చేయడం కోసం రాములుతో పాటు తన సతీమణి కూడా అనేక కీలక భాధ్యతలు వహించరన్నారు.వారి ఆశయ సాధనకు పార్టీ సభ్యులు అందరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు,మాదారపు వెంకటేశ్వర్లు, పద్మ,రాజమౌళి, మహమూద్, సర్యనారాయణ కోరి,లక్ష్మణ్, వజ్జా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయండి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

### చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక సందర్శన





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను, వాటి పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సై ఉమ, సిబ్బంది పాల్గొన్నారు.

# అంకంపాలెంలో వికసించిన విద్యా కుసుమాలు..




### పదిలో రాణించిన విద్యార్థినిలను అభినందించిన మంత్రి సీతక్క..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పదవ తరగతి ఫలితాలలో మండల పరిధిలోని అంకంపాలెం ఏ.జి.హెచ్.ఎస్ ఆశ్రమ పాఠశాల బాలికలు విజయ దంఖా మ్రోగించారు. రాష్ట్రస్థాయిలో మాడే మౌనిక 575 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువుగా సోయం స్రవంతి 569 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా 2024, 25 గాను అకాడమీక్ సక్సెస్ మీట్ కార్యక్రమం హైదరాబాదులోని కొమరం భీమ్ ఆదివాసి భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క,సెక్రటరీ శరత్ పాల్గొని పదవ తరగతిలో అత్యధిక మార్కులతో విజయం సాధించిన మాడే మౌనిక, సోయం స్రవంతి లను అభినందించి గోల్డ్ మెడల్‌ను బహుకరించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ దిశలోనే అంకంపాలెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు చేస్తూ విద్యార్థినిల విజయానికి కారణమైన భద్రాచలం ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ డిడి మణమ్మలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతే కాకుండా ఏటీడీఓ చంద్రమోహన్, ప్రత్యేక అధికారి బాబులకు ధన్యవాదాలు తెలిపారు. పదిలో విజయం సాధించిన విద్యార్థిని లతో పాటు విద్యా బోధన చేసినా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను హెచ్ఎం శారద అభినందించారు. ఈ కార్యక్రమంలో దుర్గం గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, గతంలో పనిచేసిన హెచ్ఎం విజయలక్ష్మి, అంకంపాలెం పాఠశాల పిడి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.





# ఇల్లందు ఏరియాలో గెలిచిన సంఘాలు కార్మికుల భాదలను పట్టించుకోవడం లేదు

### టీబీజీకేఎస్ నాయకులు రంగనాథ్, జాఫర్ హుస్సేన్



**ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్)–** సింగరేణి కాంగ్రెస్ ఇల్లందు ఏరియాలో గెలిచిన కార్మిక సంఘాలు కార్మికుల భాదలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సహాయ కార్యదర్శి ఎస్.రంగనాథ్, ఇల్లందురియా ఉపాధ్యక్షులు మొహమ్మద్ జాఫర్ హుస్సేన్ పేర్కొన్నారు. ఇల్లందు కు పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని ఆనాడు ప్రగల్భాలు పలికిన నాయకులు కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేస్తుంటే చోద్యం చూస్తున్నారని వారు విమర్శించారు. పూసపెల్లి ఓసి కి ఎన్విరాన్మెంట్ క్లి యరెన్స్ వచ్చిన తర్వాత తమకు భవిష్యత్తు ఉంటుందని గంపెడు ఆశతో ఎదురుచూసిన కార్మికుల ఆశలు నిరాశలు అయ్యాయని వారన్నారు. గెలిచిన కార్మిక సంఘాలు ఆనాడు కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా చూస్తామని చెప్పిన మాటల విని కార్మికులు మోసపోయారని, డిప్యూటేషన్ పేరుతో ఇతర ఏరియాలకు పంపుతున్నప్పటికీ వారు నోరు మెదపడం లేదని అన్నారు. కొంతమంది సీనియర్ కార్మికులు బదిలీ చేయమని అడుగుతున్నప్పటికీ వారిని పక్కకు పెట్టి డిప్యూటేషన్ ఇవ్వడంలో ఆధ్వర్యంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. అదేవిధంగా కార్మికుల సీనియారిటీ కాదని ప్రొటెక్టెడ్ వర్క్ మెన్ అని కొంతమంది జూనియర్ కార్మికులను అప్పటికప్పుడు జిఎం స్ట్రక్చర్ కమిటీలో పేర్లు పెట్టించి వారిని ఆపే ప్రయత్నం చేయడం కార్మిక ద్రోహమేనన్నారు. కార్మికుల పిల్లల పాఠశాలలు ప్రారంభమవుతున్న ఈ తరుణంలో ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం తగలదని అన్నారు. ఒకవైపు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పారదర్శకంగా బదిలీలు చేయాలని చెబుతున్నప్పటికీ కొంతమంది నాయకులు అధికారులతో కుమ్మక్కై ఆపడానికి అడ్డదారులు వెతుకుతున్నారని విమర్శించారు. ఒకవేళ గెలిచిన యూనియన్లు కార్మికుల సమస్యలను పట్టించుకోని ఎడల పెద్ద ఎత్తున కార్మికుల పక్షాన ఉద్యమిస్తామని అన్నారు. బదిలీలలో జరుగుతున్న అవినీతి అక్రమాలను అరికట్టవలసిన బాధ్యత ఏరియా అధికారులపై ఉన్నదని, ఏరియా గౌరవాన్ని కాపాడటానికి అధికారులు సైతం పూలుకోవాలని వారు హితవు పలికారు.

# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్) – సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వేలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు మరియు కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం మరియు పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, డిఈ లు,సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

## నివాళులు అర్పించిన శాసనసభ్యులు కోరం కనకయ్య






ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో బుధవారం రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలకు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళు లర్పించారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరం కనకయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ 42 సంవత్సరాల పిన్నవయసులోనే దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి బడుగు బలహీన వర్గాలకు యువతకు సంక్షేమ పథకాలు నూతన సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి రాజీవ్ గాంధీ అని కోరం కొనియాడారు. దేశం కోసం ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం రాజీవ్ కుటుంబం అని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే కులాలకు మతాలకు అతీతంగా నిరుపేదలకు యువతకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రిగా దేశంలో ఉన్న యువత అభివృద్ధి కోసం కంప్యూటర్ సంస్కరణలను,సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టి నూతన అధ్యయనానికి తెర లేపారన్నారు. కంప్యూటర్ వ్యవస్థకు ప్రాధాన్యత నిచ్చి యువతకు మంచి మార్గాన్ని చూపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు.రాజీవ్ గాంధీ తాత నెహ్రూ వారి అమ్మ ఇందిరాగాంధీ ప్రజల కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నూతన సంస్కరణను చేపట్టి ప్రపంచ పటంలో భారత దేశ కీర్తిని నిలబెట్టారని తెలిపారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య భూమిక పోషించిందని పేదల అభివృద్ధి కోసమే పని చేసిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకవచ్చి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలన్నారు. రాజీవ్‌గాంధీ యువత కోసం కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడంతో ప్రపంచ పటంలో భారత దేశము కంప్యూటరీకరణలో నూతన అధ్యయనం నెలకొల్పిందన్నారు. భారతదేశ అభివృద్ధి కాంగ్రెస్తోనే ముడిపడి ఉందన్నారు. రాజీవ్ గాంధీ బ్రతికుంటే దేశం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. నేడు బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ నిరుపేదలను వారి అభివృద్ధిని పట్టించుకోకపోవడంతో దీంతో నిరుపేద యువత వెనుకబడిపోయిందన్నారు. రాజీవ్ గాంధీ బ్రతికి ఉంటే యువతకు మార్గదర్శక నిలబడి దేశం ఇంకా ఎంతో అభివృద్ధి చెందే దన్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను నేటి యువత ప్రజలు స్త్రీలు ముందుకు తీసుకుపోవాలని తెలిపారు.దేశ అభివృద్ధితో పాటు మధ్యతరగతి నిరుపేద యువతి,యువకులకు ప్రజలకు మేలు జరగాలంటే రానున్న కాలంలో రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవరకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ తాజా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మండల ప్రజాపరిషత్ మాజీ తాజా వైస్ చైర్మన్ మండల రాము, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం, ఇల్లందు పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణప్రధాన కార్యదర్శి జాఫర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడివాడ వీరభద్రం,బొల్ల సూర్యం, చిల్ల శ్రీనివాస్, మున్నా బాయ్, ఇమామ్, ఆరెమ్ కిరణ్, నెహ్రూ ( సైదులు) మాజీ కౌన్సిలర్లు ఆజమ్, గుండం పల్లిసతీష్ నాయుడు, బోగా నందకిషోర్, గుడా బాబూరావు, మేకల మల్లేష్,పడిదల నవీన్ కుమార్, రాయిశెట్టి పోశం, గోపగాని రాజు, మహిళా నాయకురాలు బత్తుల చెంచమ్మ,హరి హర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, సీనియర్ న్యాయవాది సువర్ణపాక సత్యనారాయణ, రుద్ర రామస్వామి, కోటయ్య, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రజతోత్సవ సంబురాలు అంబరాన్ని తాకాలి





## టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్

## టిజెఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– ఈ నెల 31న హైదరాబాద్‌లోని జలవిహార్‌లో జరిగే "జర్నలిస్టు జాతర" రజతోత్సవ సభ సంబురాలు అంబరాన్ని తాకేలా జరుపుకోవాలని టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన యూనియన్ సభ్యులు సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల జాతర సంబురాలు విజయవంతం చేసేందుకు జర్నలిస్టు లు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. టీయూడబ్ల్యూజె, టీజేఎఫ్ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి అవుతున్నందున హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు భద్రాద్రి జిల్లా నుండి జర్నలిస్ట్ మిత్రులు పెద్ద ఎత్తున కదలిరావాలన్నారు. 2001మే లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం టీజేఎఫ్ ఆవిర్భవించిందన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందుండి తెలంగాణ సాధించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతా రన్నారు.ఈ సభ కు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈసమావేశంలో టీయూడబ్ల్యూజె జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకత్వం కొట్టి నవీన్, రమేష్,యాకుబ్ పాషా,శేఖర్,రాము, ప్రవీణ్, దుర్గ, శ్యామ్,, మోటమర్రి రామ కృష్ణ, శేఖర్, రాజ శేఖర్, రాజ్ కుమార్ తాంత్ర , ఆన్వర్, నాగరాజు,టిజె ఎఫ్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ ,పోక్సో మానవ రవాణాలపై అవగాహన కలిగి ఉండాలి : డిఎస్పి సతీష్ కుమార్



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– టీచర్లు అందరు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం పాత పాల్వంచ హై స్కూలులో జరుగుతున్న జిల్లా స్థాయి జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా తరగతులకు హాజరై సైబర్ క్రైమ్, పోక్సో, మానవ రవాణ చట్టాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఎస్ పి మాట్లాడుతూ టెక్నాలజీ పెరగడం వలన సైబర్ నేరగాళ్లు రకరకాల పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు.లాటరీ తగిలిందని, బ్యాంకు నుండి మాట్లాడుతున్నామని, సిబిఐ ఆఫీసర్స్ అని బెదిరించడం వంటివి ఫేక్ కాల్స్ అని, అంతేకాక సోషల్ మీడియా లింక్స్, వస్తువులు కస్టమ్స్ ఆఫీస్ లో ఉన్నాయి డబ్బులు పంపండి అని వచ్చే కాల్స్ నమ్మరాదని పేర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కినట్లయితే తక్షణమే సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలని లేదా 1930 కి గంటలోపు ఫోన్ చేయాలని సూచించారు.ఇటీవల మైనర్ బాలికలు, బాలురపై లైంగిక దాడులు జరుగుతున్నాయని దీనిని అరికట్టుటకు ప్రభుత్వం పోక్సో చట్టం తెచ్చిందన్నారు.పేదరికంతో మనవ అక్రమ రవాణా జరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. డబ్బు ఆశ చూపి కొంతమంది బ్రోకర్లు గల్ఫ్ దేశాలకు తరలించి ప్రజలను హింసిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు, కోర్స్ డైరెక్టరు పద్మలత, డిఎస్పి సతీష్ కుమార్,డిగ్రీ లెక్చరర్ డా.శ్రీదేవిలను పూల మొక్క, శాలువాలుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి సురేష్ బాబు, తోటమల్ల డిఆర్‌పిలు ఎడారి ప్రకాష్, పరమయ్య, కమలాకర్, జయబాబు, తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు చేయూత



దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలోని మల్కారం గ్రామానికి చెందిన బత్తుల రవి భార్య బత్తుల కుమారిఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి గ్రామంలో మృతి చెందారు. అక్కడ నుండి దమ్మపేట వరకు అంబులెన్స్ లో ఉచితంగా తీసుకోని వచ్చి వారి బంధువులు వచ్చేదాకా దమ్మపేట పల్లె ఆసుపత్రి ముందు అంబులెన్స్ లోనే వుంచి భాంధువులు వచ్చి మృతదేహాన్ని చూశాక అక్కడ నుండి దమ్మపేట స్మశానవాటిక వద్ద దహనసంస్కారాలు నిర్వహించారు. దహన సంస్కారాల నిమిత్తము వారికి రూ 3000 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అజీం,పాలడుగుల అబ్బులు,రొయ్యల కుమార్, షేక్ జాన్‌పాషా, పలువురు యువకులు పాల్గొన్నారు.

# అటవీ అధికారుల దాడులు ఆపాలి

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....




ఎస్సీ,బీసీ లపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. వీఎం బంజర్ చలమాల సూర్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దళిత బిసి వర్గాల సంబంధించిన వెనకబడిన వారు గత 25 సంవత్సరాల నుండి పోడు సాగు చేసుకుంటున్నారని అన్నారు. వారిపై ఫారెస్ట్ అధికారులు దాడులకు జరుపుతున్నారని తక్షణమే నిలుపుదల చేసి వారికి రక్షణగా నిలబడాలనివిజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కార్మికులకు రోజువారి 600 రూపాయలు కూలి ఇవ్వాలని, 150 రోజులు పని దినాలు కల్పించాలని కోరారు. పోడు సాగుదారుల గిరిజనులకు కరెంటు మోటర్లు కరెంటు సౌకర్యాన్ని కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలను అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రాజీవ్ వికాస్ లోన్లు అరుగులైన యువకు లందరికి ఇవ్వాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, కుంజా రాములు, నేలమ్మ, విజయ కుమారి, చిలకా రమణ, రేసు పద్మావతి, రమాదేవి, పోతిని బుచ్చయ్య, చిలక రామ చంద్రుడు, గద్దం శ్రీను,రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ,బానోత్ కిషోర్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : బుధవారం ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్ద తండా కి చెందిన బానోత్.శ్రీను ,పద్మ ల కుమార్తె సుష్మ ,రవి వివాహ వేడుక కార్యక్రమం పెద్దతండా నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ,బానోత్ కిషోర్ పాల్గొని నూతన వధూవరు లను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.కిషోర్, నవీన్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి భూక్యా సురేష్ ఆర్థిక సాయం..



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... మండల కేంద్రంలో ఇటీవల అకాల మరణం చెందిన నలగాటి అక్కమ్మ భర్త ఆగయ్య కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ 50కేజీల బియ్యంతో పాటు కొంత ఆర్థిక సహాయం అందించారు. వికలాంగుడు ఆగయ్య అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న భూక్యా సురేష్ స్థానిక మండల నాయకులతో కలిసి బియ్యంతో పాటు అర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండీ. హాఫీజుద్దిన్ మాట్లాడుతూ ఆపద అనే పదం చెవిలో పడేలోపే, నేను ఉన్నాను అని తనవంతు సహాయం చేయడానికి ముందు ఉండే మంచి మనిషి మన భూక్య సురేష్ నాయక్ అని కొనియాడారు. తన సొంత మండలంలోనే కాదు, పాలేరు నియోజకవర్గంలో ఏ మండలంలోనైనా ఆపదలో ఉన్నారు అని తెలిస్తే, క్షణం ఆలోచన చేయకుండా తనవంతుగా ఏదో రూపంలో సహాయం చేయడానికి వెనుకాడని మంచి మనిషి మన భూక్య సురేష్ నాయక్ అని అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో నలగాటి అక్కమ్మ మరణ వార్త విని, తనవంతుగా 50కేజీల బియ్యం, 3000 ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, అందుకు ఆమె కుటుంబ సభ్యుల తరుపునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ హాఫీజుద్దీన్, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, బెల్లంకొండ వెంకన్న, బారి వీరభద్రం, షేక్ నాగుల మీరా, పెంద్ర ఆంజయ్య, వసుకుల రామారావు, దామళ్ల పాపారావు, కాంగ్రెస్ యువజన విభాగం బెల్లంకొండ సాయి కిరణ్, మొహమ్మద్ రఫీ, వడిత్య సైదా నాయక్, కొమ్ము సుధాకర్, నలగాటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను జయప్రదం చేయండి



వైరాసూర్యమేజర్ న్యూస్:: వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో వైరా లో జరుగు జాబ్ మేళా ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గ్రంధి ప్రవీణ్ తెలిపారు సింగరేణి కాలరీస్ సహకారంతో జరుగు జాబ్ మేళాలో 80 ప్రైవేట్ సంస్థ సహకారంతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు అని తెలిపారు శనివారం ఉదయం 9 గంటల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తారని ప్రవీణ్ తెలిపారు క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువకులు అప్లై చేసుకుని 9 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని సెలెక్ట్ అయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు కావున నిరుద్యోగ యువత అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలో నిర్మించుకోవాలని తెలిపారు.

## వైభోగమేతంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - భారీగా తరలివచ్చిన భక్తజనం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... పెనుబల్లి మండలం వియం బంజర్ లో కొలువైయున్న అభయాంజనేయస్వామి ఆలయ ంలో పంచముఖ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద యం 6 గంటలకు మండప పూజలు గర్తనాస్యం, బీజనాస్యం, ధాతునాస్యం, నిర్వహించి 8.52 గంటలకు శతభిష నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశం నందు యంత్ర శుభముహూర్తాన గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కావించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ప్రధాన అర్చకులు శ్రీరంగం శ్రీనివాస చారి, వేద పండితులు సమస్త యజ్ఞ, హెూమాలు నిర్వహించారు. గురువారం ఉదయం 6 గంటల నుండి సుప్రభాత సేవ మంగళ తోరణం, విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, హనుమాన్ రక్ష కంకణం, 108 బిందెలతో జలాభిషేకం, హనుమాన్ చాలీసా సహస్రనామార్చణలు, మహా నివేదనలతో మంత్రపుష్ప పూజ తీర్థప్రసాద వితరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అంజనీ పుత్రుడు, శ్రీరామ బంటు, పవన పుత్రుడు, బజరంగబలి, కేసరి నందనుడు, శ్రీరామదూత, వీర హనుమాన్, అభయ ఆంజనేయ స్వామిని కనులారా దర్శించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించారు.

## ఆదర్శ కమ్యూనిస్టు అమరజీవి మందడపు నాగేశ్వరరావు

### -మడుపల్లి సి. పి. ఐ కార్యాలయంలో ఘనంగా మందడపు నాగేశ్వరరావు 4వ వర్ధంతి వేడుకలు




మధిర, సూర్య మేజర్ న్యూస్: ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజానాయకుడు అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు అని ఆయన సిద్ధాంతాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అన్నారు. బుధవారం మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి సిపిఐ కార్యాలయంలో మందడపు నాగేశ్వరరావు 4వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.తొలుత నాగేశ్వరరావు చిత్రపటానికి సిపిఐ జిల్లా నాయకులు పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు,ఎంఏ రహీం పూలమాలలు వేసి నివాలులర్పించారు.అనంతరం జల్లా బ్రహ్మం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఊట్ల కొండలరావు మాట్లాడుతూ మందడపు నాగేశ్వరరావు తన కుటుంబం కంటే పోరాటానికే ఎక్కువ ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు.మధిర ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారిలో ఒక వ్యక్తిగా మెలిగిన వ్యక్తి నాగేశ్వరరావు అని కొనియాడారు.మల్లవరం ఎంపీటీసీగా గెలిచి ప్రజలకు సేవలు అందించారన్నారు.నాగేశ్వరరావు ఆదర్శవంతమైన రాజకీయాలను కొనసాగించారని ఈ ప్రాంత కమ్యూనిస్టులు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు.నాగేశ్వరరావు పదవులకోసం కాకుండా సామాన్యుల కోసం పోరాడిన ప్రజానేత అని పేర్కొన్నారు.నాగేశ్వరరావు ఆశించిన మార్పులు సమాజంలో ఇంకా రాలేదని వాటికోసం పోరాడాల్సిన అవసరం కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మంగళగిరి రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగా శేషగిరిరావు, అన్నవరపు సత్యనారాయణ, పూర్ణచంద్రరావు, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధినేత పోట్రు ప్రవీణ్



కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 21 : మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధినేత తెలంగాణ రాష్ట్ర బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు పోట్రు ప్రవీణ్ వంగ ముత్యాల బంజర గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి పోట్రు లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అధినేత పోట్రు ప్రవీణ్ తన మానవతా దృక్పథం చాటుకుని ఆలయ కమిటీ నిర్మాణానికి తనవంతుగా అక్షరాల 25 వేల రూపాయలను కానుకగా సమర్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు దేవాలయ కమిటీ వారు ప్రవీణ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రవీణ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి..

## –పీస్ కమిటీ సమావేశంలో రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ రాజు.



**ఖమ్మం రూరల్ సూర్య మేజన్ న్యూస్ :**
మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని రూరల్ సీఐ రాజు అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావంణంలో జరుపు కోవడానికి ఖమ్మం రూరల్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ... బక్రీద్, హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి రూరల్ , ఏదులాపురం పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధ నలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎడిటింగ్ చేసి విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు



పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. ఈసమావేశంలో పాల్గొన్నారు

# 57వ డివిజన్‌లో జిల్లా కలెక్టర్ పర్యటన

## –స్థానిక సమస్యలను వివరించిన కార్పొరేటర్ రఫీదా ముస్తఫా





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ బుధవారం ఖమ్మం నగరంలోని 57 వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ మహమ్మద్ రఫీదా బేగం ముస్తఫా డివిజన్ లో ప్రైమరీ పాఠశాల, హై స్కూల్, ఇంది రమ్మ ఇండ్లు, బస్తీధవాఖానా, డ్రైనేజీ సమస్యల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా సమస్యలకు స్పందిస్తూ కలెక్టర్ వెంటనే పరిష్కరానికి ఆదేశా లు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గున్నారు.

# డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న పోలీసు అధికారులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
గత ఏడాది డిసెంబర్ నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును చేదించడంలో కీలకమైన పాత్ర పోషించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు.



# ఏదులపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురంలో రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి వేడుకలు

## –చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు వెంపట్టి రవి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు ఎదులపురం మున్సిపాలిటీ సత్యనారాయణపురం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు. రాజీవ్ గాంధీ చిత్రప టానికి పూలమాలవేసి ఘనంగా నివాళు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టి ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూసే విధంగా చేశారని, ఈనాడు మనం చూస్తున్న డిజిటల్ పేమెంటు, ఫోన్ సౌకర్యం, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, సాఫ్ట్ వేర్ రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసి కొత్త టెక్నాలజీ తో కొత్త ట్రెండ్ ను సృష్టించిన రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతి ఏర్పాటు చేయడానికి ఆ దేశానికి సంపూర్ణ మద్దతు పలకడం వలన, అలాంటి ఉన్నత వ్యక్తిత్వాన్ని చూసి ఓర్వలేని శ్రీలంక ఎల్ టి టి ఈ తీవ్రవాదులు తమిళనాడులోని పెరంబుదూ రులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో 1991 మే 21న మానవ బాంబు ప్రయోగించి అతి దారుణంగా చంపేశారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగండ్ల శ్రీనివాస్ , తోట వెంక రెడ్డి , భుజంగ రెడ్డి , చింతపల్లి రామారావు, లింగా శ్రీను , చింత మల్ల రవి , హరినాయక్ , పెండ్లి అబ్బి రెడ్డి , వెంపటి రవి తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భూ సర్వేతో వివాదాలకు పరిష్కారం - కలెక్టర్ ముజ్మిల్ ఖాన్







**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
భూ సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఖమ్మం జిల్లాకలెక్టర్ ముజ్మిల్ ఖాన్ అన్నారు. ఎర్రుపాలెం మండలంలో ములు గుమాడు గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కాబడి భూ సర్వే ప్రక్రి యను ప్రారంభించగా బృందాన్ని పరిశీలించి రెవెన్యూ ఆఫీసర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూభారతి చట్టం 2025 ను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రెండు మండలాల్లో కలిగిన అన్ని గ్రామాల్లో సమస్యలను గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా తీసుకొని పరిష్కారాలు భూ సమస్యలపై శాశ్వత పరిష్కా రాలను చేసేందుకు ఈ కార్యక్రమా చేపట్టామన్నారు. 1930 లో జరిగిన సర్వే తో అప్పటి భూమిపై ఉన్న హక్కుదారులు యాజమాన్యం వారసత్వము ఉండకూడదు అని,రిజిస్ట్రేషన్, మ్యూటెషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ ను జోడిస్తామన్నారు. అన్ని కార్యక్రమాలకు శిక్షణ కాబడిన లైసెన్స్ కలిగిన సర్వేయర్లను ఏర్పాటు చేసి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. జిల్లాలో సుమారు 90వేల వరకు సాదా బైనామాలో ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో రైతులను పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని,నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరుగుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భూ హక్కుల యాజమాన్య ఆర్డర్ లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాలలో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుందని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాలను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి నంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తశీల్దార్ మన్నె. ఉషా శారద,ఆర్ఐ లు రవికుమార్,రాజశేఖర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలి







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఖమ్మం జిల్లాలో బక్రీద్, హనుమాన్ జయంతి పండుగను సోదర భావంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతి భద్రతల తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకో వడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ ,ఖానాపురం హవేలీ,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ ..బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభధ్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.ప్రధానంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు.అదేవిధంగా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు.ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# కాల్వొడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన

## -డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్.**
స్థానిక కాల్వొడ్డు లోని దివంగత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. 46 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ దేశానికి ఐటీ రంగాన్ని పరిచయం చేసిన వ్యక్తిగా చిరస్మరణీయుడుగా నిలిచారని రాజీవుని బాటలో నేటి యువత అన్ని రంగాల్లో రాణించాలని వారు ఆకాంక్షించారు. దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువవికాసం పేరుతో నిరుద్యోగ యువతకు ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్తా సీతారాములు, కన్నం ప్రసన్న కృష్ణ, గజ్జల వెంకన్న , %=ూా% మెంబర్ గజెల్లి వెంకన్న, 46,47 డివిజన్ అధ్యక్షులు షేక్ రజ్జి, షేక్ జానీ, సేవాదళ్ నాయకులు గౌస్ మరియు నాయకులు అల్లె సాయి కిరణ్, యూసఫ్, జాకీర్, కంకిపాటి శ్రీను, ఫరీద్, పుదుచ్చేరి ఆనంద్, మండవ జానీ, కాటం యాదయ్య, శనిగరం ఉప్పలయ్య, బాల్దె నాగేశ్వరరావు, ధరావత్ రాజు, కేశోజు వీరాచారి, ఏనుగు మహేష్, బండ వెంకటేష్, ఎమ్మె రామకృష్ణ, అంకాల వీరభద్రం, షుకూర్, కోటి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు.......

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి**

**-పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు.**

**-వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా వెంకటరామారావు దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఆధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మాయిలను మగ వారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.





# జూలూరుపాడులో స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి

## -రాజీవ్ విగ్రహానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్,వెంకటరెడ్డి నివాళి

## -రాజీవ్ సేవలను కొనియాడిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి ని మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ లో నిర్వహించారు.రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత లేళ్ల వెంకటరెడ్డి హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ భారతదేశానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవ్ గాంధీ దన్నారు.దేశానికి ఐటీ రంగాన్ని తెచ్చి భారతదేశ నికే వన్నెతెచ్చారని,హైదరాబాద్ లో ఐటీ రంగాన్ని అభివృద్ధి పరచటంలో రాజీవ్ గాంధీ ఎనలేని కృషి చేశారన్నారు.భారతదేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ అనేక విప్లవాత్మక ప్రజా సంక్షేమ సంస్కరణలు తెచ్చి దేశ ప్రజలకు అండగా నిలిచారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీలు దుద్దుకూరి మధుసూదన్ రావు, పొన్నెకంటి సతీష్ కుమార్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు రామకృష్ణ,ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మంద బాబు,రోకటి సురేష్, రామిశెట్టి రాంబాబు,నాగేశ్వరరావు,లేళ్ళ గోపాల్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు గుగులోతు ప్రియాంక,లచ్చు నాయక్, దుద్దుకూరి శ్రీనివాస రావు, సుమంత్, చౌడం నరసింహారావు, మల్లెల నాగేశ్వరరావు, ఆర్కే నాయుడు, వాంకుడోత్ కిషన్, ముత్తినేని నరసింహారావు, ఆనగంటి లక్ష్మి, గుంటక నరసింహారావు, కొలిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న వైరా పట్టణంలో జాబ్ మేళా నిర్వహణ

## -నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## -ఎమ్మెల్యే రాందాస్ నాయక్, -జాబ్ మేళా వాల్ పోస్టర్ ఆవిష్కరణ





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** ఈనెల 24న వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.జూలూరుపాడు మండల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశం లో రాందాస్ నాయక్ జాబ్ మేళా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చొరవతో సింగరేణి కాలరీస్ సహకారంతో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.జాబ్ మేళాలో 80 ప్రైవేట్ సంస్థలు నిరుద్యోగ యువతీ యువకులకు 5 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉందని అన్నారు.జూలూరుపాడు మండలంలోని 24 గ్రామపంచాయతీల్లో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా పై అవగాహన కల్పించాలని మండల అధికారులకు,గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సూచించారు.గ్రామాల్లో జాబ్ మేళా పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ,పంచా యతీ కార్యాలయాలు, గ్రామ కూడ ళ్లలో యువతకు అవగాహన కల్పించాలని పేర్కొ న్నారు. జాబ్ మేళాలో టెన్త్ పాస్,ఇంటర్, ఐటిఐ, డిప్లమా,డిగ్రీ,బి టెక్, పీజీ,ఫార్మసీ చదివి ఉద్యోగాలు రాని నిరుద్యోగ యువత అధిక సంఖ్య లో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు.జాబ్ మేళాలో పేర్లు నమోదు చేసుకునే ఆసక్తిగల యువతీ యువకులు కరపత్రాల్లోని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకో వాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్,వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్,ఎంపీఓ తులసీరామ్,ఎస్సై రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి,మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, ఏపీఎం సత్యనారాయణ రాజు,ఏపీఓ రవికుమార్,మాజీ ఎంపీటీసీలు మధుసూదన్ రావు,సతీష్ కుమార్ వివిధ శాఖల అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పరిహారం చెల్లించకుంటే జే కే ఓసీ నీ అడ్డుకుంటాం

## - సింగరేణికి అఖిల పక్షం హెచ్చరిక



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).** 2013 భూ నిర్వాసిత పునరావాస చట్ట ప్రకారం పరిహారం చెల్లించకుంటే జెకె ఓసిని అడ్డుకుంటామని అఖిలపక్షం సింగరేణికి హెచ్చరిక చేసింది.సింగరేణి ఓసీ మినహా మిగిలిన క్వార్టర్స్,సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలని,ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధిని సింగరేణి సంస్థ చేపట్టాలని,ఈ ప్రాంత యువతకు ఉద్యోగం ఉపాధి అవకాశాలు సింగరేణి కల్పించాలని అఖిలపక్షం డిమాండ్ చేసింది.జే కే ఓసీ విస్తరణ ప్రాజెక్టు లో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని, ఓసీ తీసే ప్రాంతం మినహా మిగిలిన సింగరేణి క్వార్టర్స్ సొంత ఇండ్ల భూమిని రెవెన్యూ కు అప్పగించాలని,ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో త్రాగు నీరు,పారిశుధ్యం, రోడ్లు డ్రైనేజీ,ఇందిరమ్మ ఇళ్లు సింగరేణి సంస్థ ద్వారానే చేపట్టాలని కోరింది.ఓసీ ప్రభావిత ప్రాంతాల యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించాలని కోరుతూ జే కే ఓసీ ప్రభావిత ప్రాంత అఖిలపక్ష నేతలు బుధవారం సాయంత్రం సింగరేణి జీ ఎం కృష్ణయ్య కి వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల బాగోగులు చూడకుంటే ఓసీ పనులు సాగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం పార్టీ అబ్దుల్ నబి, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, వెన్నంపల్లి శ్రీనివాస్ సీపిఐ, కాంగ్రెస్ ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్ టిడిపి, సదరం మహేష్ బీఆర్ఎస్, టీ లాలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, దనసరి రాజు, మాచర్ల విజయ్, పోతిరెడ్డి సారంగపాణి, బి హర్సింగ్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓణీల వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామ లో బుధవారం జరిగిన మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు కొయ్యల అచ్యుతరావు సోదరుడు కొయ్యల నాగరాజు పాంచాలి దంపతుల కుమార్తె ఓణీల వేడుకలో జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని వేడుక జరుపుకుంటున్న చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వేడుకకు విచ్చేసిన వారిని ఆత్మీయత తో పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తో పాటు మాల మహానాడు సంఘం నాయకులు బొజ్జా రమేష్, యువ నాయకుడు బుల్లికొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

## -పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్, -పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరా దని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

## -కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసనమ ండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, పార్టీ శ్రేణులతో కలిసి 50 డివిజన్ కార్పొరేటర్, పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి శరత్ కుమార్ బుధవారం భారత మాజీ ప్రధాని, భారతరత్న , స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మయూరి సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కార్పొరేటర్ శరత్ కుమార్ కొనియాడారు. సమాచార విప్లవ పితామహుడు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైరాలోభారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా

## : శీలం వెంకట నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, ఆయనవిగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు,

వైరాసూర్యమేజర్ న్యూస్::-

భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి 35 వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘన నివాళి అర్పించిన మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పలువురు రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు, శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని ఆయన సేవలను కొనియాడారు... ఈ



కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, కట్ల రంగారావు, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు పాలేటి నరసింహారావు, పణితి శ్రీను, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఆది ఆనందరావు, ధర్నా రాజశేఖర్, సంగెపు వెంకన్న, పువ్వాళ్ళ రాము, కన్నెగంటి నగేష్, కొమరనేని కిరణ్, నారా పోగు రవి, సయ్యద్ అన్వర్, వెంగళ కృష్ణ, మెరుగు వెంకటి, బత్తుల నాగరాజు, బండారు తిరుపతిరావు, ఏదునూరి చిన్న కోటయ్య, వస్సవరపు కొండలు, కర్లకంటి రాజా, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురం లో రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి వేడుకలు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు.

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టి ప్రపంచం మొత్తం భారతదేశ%శీ% వైపు చూసే విధంగా చేశారని, ఈనాడు మనం చూస్తున్న డిజిటల్ పేమెంటు, ఫోన్ సౌకర్యం, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, సాఫ్ట్ వేర్ రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసి కొత్త టెక్నాలజీ తో కొత్త ట్రెండ్ ను సృష్టించిన రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతి ఏర్పాటు చేయడానికి ఆ దేశానికి సంపూర్ణ మద్దతు పలకడం వలన, అలాంటి ఉన్నత వ్యక్తిత్వాన్ని చూసి ఓర్వలేని శ్రీలంక ఎల్ టి టి



ఈ తీవ్రవాదులు తమిళనాడులోని పెరంబుదూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో 1991 మే 21న మానవ బాంబు ప్రయోగించి అతి దారుణంగా చంపేశారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బండి ఎల్లయ్య బండి ఉపేందర్, ధరావత్ లాలు ధరావత్ రవి, బాదావత్ బాబురావు,నాగేంద్రబాబు, రాజేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# కూసుమంచిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..

## -అన్నదానం చేసిన కాంగ్రెస్ నాయకులు..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోని మినీ గాంధీ భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ హాఫీజుద్దీన్ నివాసం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన నాయకులు, ఆ తరువాత రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎండీ. హాఫీజుద్దీన్ మాట్లాడుతూ దేశంలో కంప్యూటర్ రంగాన్ని తొలిసారి పరిచయం చేసి దేశాన్ని 21 వ శతాబ్దం లోకి పరుగులు పెట్టించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కిందన్నారు. నవోదయ విద్యాలయంను స్థాపించి సామాన్య పేదలకు కార్పోరేట్ రెసిడెన్షియల్ విద్యను అందించిన ఘనత రాజీవ్ గాంధీదేనన్నారు.



ఆయన సేవలు దేశానికి మేలు చేశాయని, అనేక సంస్కరణలు చేసిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశానికే అంకితమైన రాజీవ్ గాంధీ సేవలను అందరం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య,టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కూసుమంచి మాజీ ఎంపీటీసీ, మాదాసు ఉపేందర్, కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న మోహన్, మండల నాయకులు మంకెనా శ్రీనివాస్, యడవల్లి రామిరెడ్డి, పెండ్ర అంజయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బెల్లంకొండ శరత్, బానోత్ పీర్యానాయక్, గుండా దామోదర్ రెడ్డి, బొల్లికొండ శ్రీనివాస్, బెల్లంకొండ వెంకన్న, రేలా ప్రదీప్ రెడ్డి, యడవల్లి ముత్తయ్య, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, భూపాల్ రెడ్డి, చెన్ను వెంకటరమణ, షేక్ నాగుల్ మీరా, కందుల వెంకన్న, సంగయ్య, మారోజు బీష్మాచారి, లింగారెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, సైదా, నరేష్,రామారావు,సురేందర్ రెడ్డి,సెట్రామ్ నాయక్, బొంగనాయక్, రవి నాయక్, మాధవరెడ్డి, కాంతారావు, రాంబాబు, నాగయ్య, పాపారావు, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వహిందూ మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్ నియామకం

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 21 :



విశ్వహిందూ మహా సంఘటన దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు సత్తుపల్లి నియోజకవర్గ విశ్వహిందూ మహా సంఘ్ ఇన్చార్జిగా చెవుల నరేష్ ను నియమించారు. ఈ సందర్భంగా మద్దిశెట్టి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, విశ్వహిందూ మహా సంఘ్ జాతీయ పీఠాధిపతులు యోగి ఆదిత్యనాథ్ సూచనల మేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు నియోజకవర్గాల ఇన్చార్జులను నియామక ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం విశ్వహిందు మహా సంఘ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా చెవుల నరేష్ కు నియామక పత్రం అందజేసినట్లు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ సందర్భంగా చెవుల నరేష్ మాట్లాడుతూ తనకి ఈ అవకాశాన్నిచ్చిన మద్దిశెట్టి సామేలు, యోగి ఆదిత్యనాథ్, మహంతు ముఖేష్ నాథ్, లక్ష్మీ ఠాకూర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలగాని శ్రీనివాస్ గౌడ్, బుక్క గంగాధర్ యాదవ్, పుట్టబంతి హరిబాబు, పర్స సతీష్ కుమార్, కోట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్న చింతోజు నాగేశ్వరరావు

వైరాసూర్యమేజర్ న్యూస్::



వైరా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు జోన్ చైర్ పర్సన్ సర్టిఫికేషన్ 20 25 26 వర్క్ షాపులోగ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్నారు హైదరాబాదులో జరిగిన ఆర్ సి జెడ్ సి సర్టిఫికేషన్ వర్క్ షాపులో జి ఎల్ టి ఎండి 320 కోఆర్డినేటర్ ప్రకాష్ రావు చిల్లి కౌన్సిల్ చైర్ పర్సన్ ఏం రాజిరెడ్డి జిల్లా 320 ఈ గవర్నర్ ఎలెక్ట్ మదన్ మోహన్ రేపాల 20 25 26 జిఎస్టి కోఆర్డినేటర్ కొండపల్లి రేణుక చేతుల మీదుగా ఈ సర్టిఫికెట్ను అందుకున్నారు కొత్త నాయకత్వ సాధనలు జ్ఞానం మరియు ఉద్యోగ బాధ్య తలు క్లబ్బులు సమన్వయం తో పని చేసే విధంగా అనే అంశంపై జోన్ చైర్ పర్సన్ సర్టిఫికేషన్ వర్క్ షాప్ లో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందుకున్న చింతోజు నాగేశ్వరరావు ను జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీ రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ చెరుకూరి శ్రీనివాసరావు అభినందించారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరపల్లి



కల్లూరు సూర్య రూరల్ న్యూస్ మే 20 :

మండల పరిధి యర్రబంజర గ్రామానికి చెందిన గుగులోత్ శ్రీను అన్న కుమార్తె చిరంజీవి అక్షయ చిరంజీవి హరీష్ వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు డీ పీ ఆర్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత)దేవరపల్లి పట్టాభిరామ్ బుదవారం వారి వివాహ వేడుకల్లో పాల్గొని ఆ నూతన వధూవరులను ఆశీర్వాదించారు ఆయన వెంట సండ్ర ప్రధాన అనుచరులు మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ కళ్యాణ్ కిషోర్, శ్రీను మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో ఘనంగా "మా ఇంటి మణిదీపం"

### -ఆడబిడ్డ తల్లిదండ్రులను సన్మానించిన అధికారులు..

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....



మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో కాసాని చిన్న నివాసంలో ఘనంగా మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డ పుట్టిన ప్రతి ఇంటిలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఆ ఇంట్లో పండుగ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మమిలిఖాన్ ఆదేశానుసారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మా ఇంటి మణిదీపం అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాసాని సౌజన్య-కమల్ కుమార్ దంప తులకు రెండవ ఆడపిల్ల జన్మించడం వలన వారిదంపతులను,వారి కుటుంబ సభ్యులను జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, శాలువాలతో సన్మా నించి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండలం ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి, సువర్చల, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, అంగన్ వాడీ టీచర్స్,ఏఎన్ఎం ,ఆశాకార్యకర్తలు ,గ్రామంలోఉన్నపెద్దలు హాజరయ్యారు....

## మాజీ సర్పంచ్ కొలిపాక కవలమ్మ మృతి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



మాజీ సర్పంచ్ కలిపాక కవలమ్మ (70)అనారోగ్యంతో బాధపడుతు బుదవారం మృతి చెంది%శి%ది.మండలంలోని తీగలబంజార గ్రామానికి చెందిన కవలమ్మ 2013 నుండి 2018 వరకు సర్పంచ్ పనిచేశారు.మృతిరాలుకి ఐదుగురు కుమార్తెలు,ఒక కుమారుడు తను కాంగ్రెస్ పార్టీ నాయకులు గ పనిచేస్తూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి సన్నిహితుడిగా ఉన్నారు.కమలమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న వైరా ఎం ఎల్ ఏ మాలోత్ రాందాస్ నాయక్ గ్రామానికి చేరుకొని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరంకుటుంబ సభ్యులను ఓదార్చారు.నివాళి అర్పించిన వారిలో మాజీ జడ్పీటీసీ పోట్ల కవిత,బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీను,పీసీసీ నెంబర్ కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షులు వడ్డే నారాయణ,రాంపూడి రోశయ్య,దాదు,స్థానిక నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## వధువరులను ఆశీర్వదించిన నేతలు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే 21)మండల రైతు బంధు మాజీ కన్వీనర్ గుగులోత్ శ్రీను కుమారుడు గుగులోత్ వినోద్ వివాహం బుధవారం జరిగింది. ఈ వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, ఎండీ.యాకూబ్ అలీ, తోగరు శ్రీను, మల్లేష్లు హాజరై నూతన వధువరులు వినోద్ప్రియాంక లను ఆశీర్వదించారు. చిన్నారిని ఆశీర్వదించిన సీపీఐ(ఎం) నాయకులు మాణిక్యారంలో బుధవారం జరిగిన పోతర్ల మోహన్రావుభవాని దంపతుల కుమార్తె శ్రీలత ఓనీల వేడుకకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, ఐద్వా నేత కొండబోయిన ఉమావతి లుహాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మేకల వీరన్న, పోతర్ల నాగేశ్వరరావు,వడ్డూరి వీరబాబు, దేగటి రాంబాబు,కొర్లపాటి రవి,ఈదర కోటేశ్వరరావు,అనసూరి శ్రీనివాసరావు, మోరపాక శ్రీనివాస్,బుసరాజు రామకఅష్ణ,నాగమణి,స్వరూప, శ్రీదేవి, వీరమ్మ, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశాపురోగతికి పునాధి వేసిన రాజీవ్ గాంధీ..

### -సింగరేణిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే 21)భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగంలో పురోగతికి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ పునాది వేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల అన్నారు. బుధవారం కారేపల్లిలో రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ దేశపురోగాభివృద్దికి కంప్యూటర్ టెక్నాలజీని అవసరాన్ని గుర్తించిన రాజీవ్ గాంధీ ఆదిశగా ఆలోచన చేసి ఫలితంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిశోధన రంగాన్ని విస్మరించారని, దేశాన్ని తిరోగమనలోకి నెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పేదలకు అందుతున్న పథకాలపై ప్రతి కార్యకర్త ప్రచారం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని సీఎం రేవంతర్రెడ్డి భరోసా ఇస్తున్నారన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం ద్వారానే దేశంలో ఎలాంటి అలజడులకు తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయటమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కారేపల్లి మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, కారేపల్లి గ్రామ అధ్యక్షులు పోలగాని శ్రీనివాస్, నాయకులు గుగులోత్ భీముడు, అడ్డగోడ ఐలయ్య, ఎండి హనీఫ్, ధరావత్ వినోద్ నాయక్, ఈసాల ఛాయాదేవి, బానోత్ రూప్లానాయక్, షఫీ, గుగులోత్ హర్ష నాయక్, తాడ్వాయి రాములు, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే కఠినమైన కేసులు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి మే 21)పల్లె గ్రామాల్లో బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై కేసులు నమోదు చేస్తామని కారేపల్లి ఎంపీడీవో జీ.సురేందర్, కామేపల్లి ప్రాజెక్టు సీడీపీవో దయామణిలు హెచ్చరించారు. బుధవారం కారేపల్లి మండలం ఈర్యాతండాలో కిషోర బాలికల గృహాలను అధికారులు సందర్శించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. యుక్త వయస్సు వచ్చిన తర్వాతే బాలికలు వివాహాలు చేయాలని, అలా చేస్తేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. పెండ్లీడు రాక ముందు వివాహాలు చేయటం ద్వారా బాలికలు శరీరకంగా, మానసికంగా ఇబ్బంది పడతారని వారు గర్భం దాల్చితే అనేక రుగ్మతలు కల్గుతాయని వివరించారు. పెండ్లి చేసిన ఇరుపక్షాల పెద్దలతో పాటు వరుడుపై కూడా కేసు పెట్టటం జరుగుతుందన్నారు. యువతి యువకులు 24న వైరాలో జరిగే మెగా జాబ్ మేళాను వినియోగించుకో వాలనికోరారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎం.రమణ, కార్యదర్శి వెంకటేసింగ్, అంగన్వాడీ టీచర్లు బీ.నగ్మా, బీ.శారద, వీ.బిందు తదితరులు పాల్గొన్నారు.ఆడ బిడ్డ తల్లిదండ్రుల సన్మానంమా ఇంటి మణిదీపంలో భాగంగా ఈర్యాతండాలో గుగులోత్ మోహన్ సుజాత దంపతులకు ఆడ బిడ్డ జన్మించటంతో బుధవారం అధికారులు తల్లిదండ్రులను సన్మానించి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33 వర్ధంతి వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు తో కలిసి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు భారత దేశ ఆధునీకరణ పై దృష్టి సారించారని, కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ రంగాల్లో సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం. శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, షేక్ ఇస్మాయిల్,యరమల పూర్ణ చంద్ర రెడ్డి,మీడియా చైర్మన్ మల్లెల లక్ష్మణరావు , మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యన్నం పిచ్చిరెడ్డి,జి. బాబురావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం. శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ భాష, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ,మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు, నాయకులు కోటా కృష్ణయ్య, నంద్రు జనార్ధన్, బుర్ర వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు అందించాలి- విజయ్ చంద్ర.

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-

రైతులందరకు నాణ్యమైన విత్తనాలు అందించాలని వ్యవసాయ. సహాయ సంచాలకులు స్వర్ణ విజయచంద్ర తెలిపారు. బుధవారం మీనవోలు రైతు వేదికలో డీలర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మకాలు నిర్వహిస్తే ఫీడ్ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. అందుకోసం రైతులందరికీ నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని, డీలర్స్ తప్పనిసరిగా స్టాకు రిజిస్టర్ లో రోజువారి అమ్మకాలు అప్డేట్ చేయాలి అన్నారు. స్టాక్ బోర్డు కూడా ఏ రోజు ఎంత అమ్మినారని నిల్వలు రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి బి. సాయి శివ, ఏఈఓ లు, డీలర్స్, తదితరులు పాల్గొన్నారు.



సూర్య
గురువారం 22 మే 2025

# డీలర్లు విత్తనాల కొరత చూపిస్తే చర్యలు తప్పవు..

## పాలేరు నియోజకవర్గ స్థాయి డీలర్ల సమావేశంలో పాల్గొన్న డీఏఓ

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

రైతులకు సరిపడా విత్తనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచుతుందని, ఎవరైనా డీలర్లు, దుకాణదారులు విత్తనాలను కృత్రిమ కొరత సృష్టిస్తే అట్టి వ్యాపారిపై, డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య హెచ్చరించారు. బుధవారం కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతు వేదికలో పాలేరు నియోజకవర్గంలోని 4 మండలాల విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్లకు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు అందరూ విధిగా లైసెన్స్ డిస్ప్లే చేయాలని, స్టాక్ బోర్డు, ప్రైస్ లిస్టును పొందుపరచాలని, లైసెన్సులు ఎప్పటికప్పుడు ఓ ఫామ్ లో బీసీలను పొందుపరచుకోవాలని సూచించారు. ఎటువంటి విత్తనాలకు కృత్రిమ కొరత సృష్టించరాదని, ఆ విధంగా గమనిస్తే వాటి డీలర్ల పై విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయని సూచించారు అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం టెక్నికల్ ఏ డి ఏ వాసవిరాణి మాట్లాడుతూ డీలర్లు అందరూ విత్తన చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ ద్వారా అడిగిన రిపోర్టులను అందించాలని తెలియజేశారు. విత్తన చట్టం మరియు ఇతను నియమాల గురించి పవర్ పాయింట్ ప్రజెంట్ డీలర్లకు వివరించారు. కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు




సమాచారం తెలిస్తే వెంటనే మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని తెలియజేశారు. అనంతరం తిరుమలయపాలెం ఎస్సై జగదీష్, కూసుమంచి ప్రొఫెషన్ ఎస్ఐ దివ్యశ్రీ మాట్లాడుతూ డిలర్లందరూ నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని, నకిలీ విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎన్ఎఫ్ఎల్ కంపెనీ వారి సౌజన్యంతో ఎరువుల డీలర్లకు నూతన ఈ పిఓఎస్ మిషన్లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలోని టెక్నికల్ ఏవో పవన్ మాట్లాడుతూ డీలర్లు అందరూ రానున్న సీజన్లో ఇబ్బంది లేకుండా యూరియా, డిఏపీ నిల్వలను ఉంచుకోవాలని, ఎరువుల విక్రయాలను ఈపిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే జరపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఏవోలు సీతారాం రెడ్డి, వాణి, రాధా, ఉమా నగేష్, డీలర్లు పాల్గొన్నారు.

# కూసుమంచి సీఐని అభినందించిన డీజీపీ..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ ను తెలంగాణ డీజీపీ జీ. జితేందర్ అభినందించారు. ఈ మేరకు బుధవారం డీజీపీ కార్యాలయంలో ప్రశంసా పత్రాన్ని అందించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో వృద్ధ దంపతులను కొందరు హత్య చేశారు. ఈ కేసు విషయంలో అత్యంత వేగంగా నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసే విషయంలో, కేసును చేదించడంలో కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు కీలకపాత్ర పోషించారు. ఈ విషయాన్ని ఖమ్మం జిల్లా పోలీస్ కమీషనర్ సునిల్ దత్ రాష్ట్ర డీజీపీ జితేందర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఐ, కానిస్టేబుల్ ను హైదరాబాదు లోని డీజీపీ కార్యాలయంకు పిలిపించిన డీజీపీ జితేందర్ అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ సంజీవ్ కు, కానిస్టేబుల్ నాగరాజును అభినందించారు. ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందించారు. వారి సేవలను కొనియాడారు. కష్టపడిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి గుర్తింపు ఉంటుందని, పోలీస్ శాఖ నుంచి ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులను అభినందించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ను, కానిస్టేబుల్ నాగరాజు లకు పాలేరు నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలిపారు.

# నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

### -సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేస్తా
### -నాయి బ్రాహ్మణ సంఘ నూతన అధ్యక్షుడు "కుదురుపాక"

**వైరా సూర్య మెజర్ న్యూస్ :-**





తన సామాజిక వర్గానికి అనునిత్యం అందుబాటులో ఉంటూ,సమస్యల పరిష్కారమే ఏజెండాగా ముందుకు సాగదు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడు కుదురుపాక వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం వైరాలోని నాయి బ్రాహ్మణ సంఘానికి సంబంధించిన కమిటీ హాల్ లో మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణుల తో ఆ సంఘ జిల్లా కన్వీనర్ నంద్యాల నరసింహారావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.ఆ సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించుకుని ఆ సంఘ జిల్లా నాయకులు రావులపాటి శ్రీనివాసరావు, ఖమ్మం పట్టణ అధ్యక్షుడు ఎలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైరా మున్సిపాలిటీ నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా కుదురుపాక వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా గజ్జల రామకృష్ణ,కార్యదర్శిగా గజ్జల నరసింహారావు,జాయింట్ సెక్రెటరీగా రాచమళ్ళ శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా కుదురుపాక వెంకన్న, రాచమల్ల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారుడిగా దేవరకొండ కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా కుదురుపాక కోటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుదురుపాక నాగరాజు, మంచికంట వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా నంద్యాల వెంకటనారాయణ, గజ్జల గోపాలకృష్ణ,చిన్న ముత్తెవి ప్రసాద్, దార అర్లప్ప ను ఎన్నుకున్నారు. అనంతరం ఆ సంఘ నూతన అధ్యక్షుడు కుదురుపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు న్యాయపరమైన ప్రతి సమస్యలో అండగా నిలబడతానని,సామాజిక వర్గ ప్రజలపై జరుగుతున్న దాడులను సంఘటితంగా ఎదుర్కొంటామని ఆయన తెలియజేశారు.

# పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల మంజూరు కొరకు మే 31 లోపు దరఖాస్తు చేసుకోవాలి

### -షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

2024-25 విద్యాసంవత్సరమునకు గాను పోస్టుమెట్రిక్ ఉపకార వేతనములకు సంబందించి జిల్లాలోని యస్.సి, యస్టీ, బి.సి ఇ.బిసి, మైనారిటీ కులాలకు చెందిన విద్యార్థులు అర్హతలను బట్టి పోస్టుమెట్రిక్ కోర్పులు చదువుతున్న ఫ్రెష్ , రెన్యువల్ అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు తమ వివరములు ఈ పాస్ వెబ్ సైట్ %ట్ట్రిజూాం/వశ్రీఖఅస్త్రుఖుఖవజూఖం.ఎస్ర్రస్ర.స్రశీజ.ఱఅ% నందు ఉపకార వేతనములు మంజూరి నిమిత్తం నమోదు చేసుకోవడానికి ఈ నెల 31 తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత కలిగిన ఫ్రెష్, రెన్యువల్ విద్యార్థిన్ విద్యార్థులు వారి సంబందిత వివరములు ఈ%-% పాస్ వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలని, విద్యార్థినీ, విద్యార్థులు తప్పనిసరిగా తమ బ్యాంకు ఆకౌంటును సంభందిత బ్యాంక్ బ్రాంచ్ నందు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని తెలిపారు.ఇట్టి విషయము నందు సంబందిత కళాశాలల ప్రధానాచార్యులు, యాజమాన్యం వారు వారి విద్యా సంస్థలలో చదువుతున్న అర్హత కలిగి వున్న విద్యార్థినీ, విద్యార్థులు అందరు పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనములకు దరఖాస్తు చేసుకొనుటకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్స్ డిజిటల్ కీ ని సంభందిత కాలేజీ ప్రిన్సిపాల్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలి కాలేజ్ ఇ-పాస్ లాగిన్ నందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, విద్యార్థుల ఇవికార వేతనాల దరఖాస్తులను దృవీకరించిన తర్వాత డిజిటల్ సిగ్నేచర్ ద్వారా మాత్రమే కా-పాస్ లాగిన్ లో జిల్లా అధికారికి పార్వర్డ్ చేయాలని తెలిపారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి ..రామనాధం

### -తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తాత సుధాకర్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**





తెలుగుదేశం పార్టీ నీ పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆపార్టీ జిల్లా నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పార్టీ కార్యకర్తలను కోరారు.బుదవారం ఆపార్టీ ముఖ్యుల సమావేశాన్ని దిద్దపూడి గ్రామంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా,పరిశీలకుల ఓదాలో రామనాథం పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.ఆనాడు వున్న కేంద్ర ప్రభుత్వాలు తెలుగు ప్రజలను రాజకీయంగా అనగదొక్కుతేంటే రాజకీయాలకు ప్రత్యామ్నాయం వుండాలని తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కాపాడేందుకు ఆనాడు నందమూరి తారక రామారావు ప్రాంతీయ పార్టీ గా తెలుగు దేశం పార్టీని1983లో నెలకొల్పి వెంటనే ప్రజల అసీసులతో ముఖ్యమంత్రి అయున ఘనత స్వర్గీయ నందమూరి తారకరామారావుదన్నారు.తెలంగాణ మెజార్టీ ప్రజలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అలాంటి మహానుభావుల ఆశయాలను నిరవేరుస్తున్న నారాచంద్రబాబు నాయకత్వంలో పనిచేయాలని యువత కోరుకుంటుందని ఉద్ఘాటించారు.జరగబోవు స్థానిక ఎన్నికల్లో టిడిపి సత్తా చాటలని పిలుపునిచ్చారు.మరో సారి ఆపార్టీ మండలాద్యక్షులుగా తాత సుధాకర్ రావుని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు.పార్టీకి విడేయుడుగా,నిబద్ధతతో పనిచేస్తున్న తాత సుధాకర్ రావుని డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,జిల్లా,మండల నాయకులు అభినందించారు.ఈ సమావేశంలో చెరుకూరి.చలపతి,దామా శ్రీను,పామర్తి శ్రీను,ఎలానాటి భారత్ లక్ష్మణ్,సైదులు, చేరుకుపల్లివెంకటేశ్వర్లు,బండారుపల్లి భాస్కర్,మద్ధిన్ని వేంకటేశ్వర్లు,మరియదాస్, గోసు హనుమాన్,శ్రీను, మేడ కృష్ణ,మేర,పిడియాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సమాచార విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**-ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి శ్రేణులతో కలిసి భారత మాజి ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా అన్నారు. భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణాంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33



శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని, ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు. మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మడూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కామా అశోక్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ ,తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్ణ, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరి నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
భారత మాజీ ప్రధాని రాజీవ్ంధీ సేవలు మరవలేనివి అని పలువురు కాంగ్రెస్ నాయకులు కొనియాడారు...మండల కేంద్రంలో రాజీవ్గాంధీ వర్ధంతి ని గాంధీ పథం మండల కన్వీనర్ రెడ్డిమళ్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశంలో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. ఐటీ రంగం ను ప్రపంచం కు తెలియచేసిన ఘనత ఆయన కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగవీటి నాగేశ్వరరావు ,రాయపూడి నవీన్,వెంకన్న, జెర్రిపోతుల సత్యనారాయణ, ఉపేందర్రావు,కుక్కల హనుమంతరావు, మైశా శంకర్,కడియాల నరేష్, గుండా బ్రహ్మం,సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఖమ్మం కోసం సంయమనం పాటిద్దాం

**- బిజెపి శ్రేణులకు పొంగులేటి సూచన**

**- జాతీయవాదులపై దాడి బాధాకరం**

**-నిందితులపై తగు చర్యలు తీసుకోవాలి**

**-పోలీసు శాఖకు సుధాకర్‌రెడ్డి విన్నపం**

**-తిరంగ్ యాత్ర విజయవంతం పట్ల ప్రజలకు అభినందనలు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కులమతాలకతీతంగా సంబురాలు జరుపుకుంటుంటే ఖమ్మంలో అందుకు వ్యతిరేకంగా జాతీయవాదులపై దాడులు జరగడం బాధాకరమని, శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరంగ్ ర్యాలీ విజయవంతం కావడంతో పాటు, జాతీయవాదులకు అన్యమతస్తుల దాడిని గురించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించేందుకు జిల్లా అద్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరంగ ర్యాలీ జరిగిన తీరు తెన్నులతో పాటు, జరిగిన గొడవకు గల కారణాల గురించి సుధాకర్‌రెడ్డి జిల్లా పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగ యాత్రకు అన్ని ప్రాంతాల్లో కులమతాలకతీతంగా ప్రజలు నీరజనాలు పడుతున్నారని, అదేమాదిరిగా ఖమ్మంలోనూ జరిగిందని, కానీ ర్యాలీ ముగింపు దశకు చేరిన తర్వాత ఇద్దరు అన్యమతస్తుల మూలంగా గందరగోళం జరిగిందని కోటేశ్వరరావు వివరించారు. అనంతరం ఇరువురు మూలాన వందలాది మంది గుమ్మిగూడి బిజెపి లీగల్ అడ్వయిజర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, కారకుల్కైనవారిపై తగు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు స్పందించిన సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు విచారణ జరుపుతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసుశాఖకు సహకరించాలని, తద్వారా శాంతియుత ఖమ్మంని పునరావృత్తం చేసేందుకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు సుధాకర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో సుమారు 3000 మంది తిరంగ యాత్రలో



పాల్గొన్నారని, ముఖ్యంగా మాజీ జవాన్లు యాత్రను బలోపేతం చేయడంతో పాటు, దేశ సమగ్రతను, జాతి ఐక్యతను చాటిచెప్పేలా కృషి చేశారని అన్నారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడంతో పాటు, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. దాడి ఘటన విషయంలో పోలీసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నింధితులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవి.రమేష్, నున్నా రవి కుమార్, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీడీఓ.యం.యర్రయ్య**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపి డీఓ యం.యర్రయ్య అన్నారు.మండలం లోని బైరవునిపల్లి లో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడ పిల్లలు పుట్టిన ఇళ్లకు బుధవారం వెళ్లి చినారులను ఆశ్వీరదించారు. పండుగ వాతావారణం మధ్యలో తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.సర్టిఫికెట్ ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు, ఆడ పిల్లల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు.ఆడ పిల్ల పుట్టిన దగ్గర నుంచి వారికి సరైనా అవగాహన



కల్పిస్తే... అన్ని రంగాలలో ముందు వరసలో ఉంటారని అన్నారు.ఆడ పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అన్నారు.వారి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కోన్నారు.సుకన్య -సమృద్ధి యోజన పథకం యెక్క ఉద్దేశ్యం ను వివరించారు.ఈ కార్యక్రమంలంలో ఐసీడీఎస్ ఏసీడీపీ రత్న కుమారి,సూపర్వజర్ పార్వతి,పంచాయతీ కార్యదర్శి,అంగన్వాడీ టీచర్లు,ఆయాలు తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో రాజీవ్ గాంధీ పాత్ర కీలకం – ఐవైసి అధ్యక్షులు చీకటి కార్తీక్





### ఘనంగా మాజీ భారత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి

### చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** దేశ భవిష్యత్తు కోసం స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు నేటి అభివృద్ధికి ఎంతో కీలకమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ కి నివాళులర్పించిన అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశానికి ఎనలేని సేవలు చేసిన గొప్ప నాయకులని, బ్యాంకులను జాతీయం చేయించిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కిందన్నారు. దేశంలో ఐటి రంగాన్ని ప్రవేశపెట్టింది రాజీవ్‌గాంధీ నని, పేద ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌గాంధీ దే అని అన్నారు. ఎంతో దూరదృష్టితో సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్థిక వ్యవస్థ సరళీకృతం చేయడం, పరిశ్రమలకు రాయితీలు, పంచా యతీ రాజ్ వ్యవస్థ పటిష్ఠత వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారనీ, 21వ శతాబ్దిలో దేశాన్ని నూతన పథంలో నడిపించేలా దిశానిర్దేశం చేశారన్నారు. యువతరంలో శక్తిమంతమైన మార్పును ఆకాక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలకడంతో ఇప్పుడు దేశం ప్రగతి దిశలో పయనిస్తోందనీ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాజీవ్‌గాంధీ ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్తల శ్రీనివాసరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెద్దబాబు, బాల పాసి, హైమావతి, , యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీలు కసనబోయిన రామ్మూర్తి, తాటి పవన్, గులాం మతిన్, పల్లి ప్రణయ్, మండల అధ్యక్షులు వాంకుడోత్ శ్రీకాంత్, అంతడుపుల శివకుమార్, జల్లారపు ఈశ్వర్, మండల ఉపాధ్యక్షులు మాలోత్ శివ, జీడి మహేష్, సాయి ప్రకాష్, ప్రదీప్, టిల్లు, సతీష్, పండు, మాతశిశు ఆసుపత్రి సిబ్బంది, పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కరపత్రాల ఆవిష్కరణ



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 25న ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్(ఏసి )హాలులో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ముఖ్య అతిథిగా, ముఖ్య వక్తగా విచ్చేయుచున్న ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎమ్మెల్సీగా ప్రమాణం స్వీకారం చేసిన ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించబడును. దానికి సంబంధించిన కరపత్రాలను పాల్వంచ పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసుమల్ల సుందర్రావుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులుపల్లంటి రమేష్, పాల్వంచ పట్టణ ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనారిటీ నాయకులు సనగ వెంకటేశ్వర్లు, ఎస్.కె చాంద్ పాషా, ఎండి రఫీ, కోళ్ల ప్రవీణ్,కావర్తి వెంకటాచారి, శనగ రామచంద్రరావు, శెట్టిపల్లి రజనీ బాబు,సాంబయ్య, వెంకటేశ్వర్లు, వంగలపూడి శ్రీను, నిట్ట అబ్బులు, బాబురావు, గొడ్ల మోహన్ రావు, ఇజ్జగాని రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో జరిమానా




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 10 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ జి. విజయ కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ముగ్గురు (3) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతను మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు అతను నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్.హెచ్. ఓ.జి. రమణారెడ్డి కథనం ప్రకారం ముగ్గురు (3) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్‌హెచ్‌ఓఐ జీవనరాజ్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా నాల్గురు(4) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు. వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు. వెంటనే జరిమానాలు విధించగా అట్టి జరిమానాలు చెల్లించారు.

## రాజీవ్ యువ వికాసంలో దళారులను కట్టడి చేయండి

### మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి యాకూబ్ పాషా



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత కొరకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలులో దళారులను కట్టడి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్‌ను కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువత కొరకు ప్రవేశపెట్టిన కార్పోరేషన్ రుణాల కోసం, లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నప్పుడు కొంతమంది దళారులు నేరుగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్ళి రుణాలు విడుదల కాకముందే దరఖాస్తు చేసుకున్న యూనిట్ విలువలో 30 నుండి 40 శాతం కమిషన్ ఇచ్చేలా ముందస్తుగా ఒప్పందం చేసుకున్న తర్వాతే లబ్ధిదారుల ఎంపిక చేశారన్నారు. ఈ విషయంపై గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఫిర్యాదులు అందించినా చూసి చూడనట్లు వ్యవహరించారన్నారు. తాజాగా రాజీవ్ యువ వికాస పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు దళారులు వెళ్ళి తమకు కమిషన్ అందిస్తేనే పక్కగా లోన్ వచ్చేలా చేస్తామని ప్రలోభాలకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తక్షణమే రాజీవ్ యువ వికాస పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నగదు నేరుగా వారి ఖాతాలోకి బదిలీ అయ్యేలా చేసి, దళారుల ఆట కట్టించాలని చెప్పారు. లేనిపక్షంలో ప్రభుత్వం లక్ష్యాన్ని అందుకోలేదని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగేలా ఉందని ముందస్తుగా జిల్లా కలెక్టర్ కు లేక రాయనున్నట్లు తెలిపారు. యూనిట్ల మంజూరులో మరియు లబ్ధిదారుల ఎంపిక లో కీలకంగా వ్యవహరిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులకు తగిన విధంగా ఆదేశాలు జారీ చేయాలని లేఖలో తెలిపానన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పద్దం నరసింహారావు మృతి






### రోడ్డుపై గేదెను ఢీ కొట్టడంతో ప్రమాదం

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పద్దం చిన్న నరసింహారావు రోడ్డు ప్రమాదంలో మరణించాడు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మల్లయ్య ప్రమాద ఘటన వివరాలను వెల్లడించారు. మంగళవారం రాత్రి సుమారు 11:20 గంటల సమయంలో రామచంద్రపురం గ్రామానికి చెందిన పద్దం చిన్న నరసింహారావు, కల్తీ కార్తిక్ అనే వ్యక్తులు తమ వ్యక్తిగత పనుల కొరకు జూలూరుపాడు వచ్చారని తెలిపారు. పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణమై రామచంద్రపురం వెళుతున్న క్రమంలో కార్తీక్ బండి నడుపుతున్నాడని, జూలూరుపాడు గ్రామ శివారు ఆర్కే ఫంక్షన్ హాల్ వద్ద అకస్మాత్తుగా గేదెలు రోడ్డు పైకి రావడంతో వాటికి తగిలి కింద పడిపోయారని, కింద పడిన పద్దం నరసింహారావుకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనమును అతివేగంతో నిర్లక్ష్యంగా నడిపి తన భర్త మృతికి కారకుడైన కల్తీ కార్తిక్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని మృతుడి భార్య పద్దం రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఏఎస్ఐ మల్లయ్య పేర్కొన్నారు.

# సింగరేణిలో కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి




### కార్మికుల మనోభావాలను కాపాడాలి

### ఐఎన్‌టీయూసి నేతలు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్న కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టీయూసి) డిమాండ్ చేసింది. ఐఎన్ టీయూసి రాష్ట్ర సెక్రటరీ జనరల్,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం ఐఎన్ టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యారాజన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా త్యాగరాజన్ మాట్లాడుతూ సింగరేణి మేనేజ్మెంట్ ఇటీవల విడుదల చేసిన బదిలీ నిబంధన సర్క్యులర్ పూర్తిగా కార్మికుల అభ్యున్నతికి వ్యతిరేకంగా ఉందని తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పర్చేస్ డిపార్ట్మెంట్, కోల్ బ్రాంచ్, స్టోర్స్ , రిక్రూట్మెంట్ సెల్, అకౌంట్స్ ముఖ్యమైన పోస్టుల్లో పనిచేసే ఉద్యోగులు కనీసం నాలుగు సంవత్సరాల సేవ పూర్తి చేసినప్పుడే బదిలీకి అర్హులని,ఈ కీలక పోస్టుల్లో ఇప్పటికే పనిచేసిన ఉద్యోగులను మళ్లీ నియమించరాదని, పర్మనెంట్ ఉద్యోగి బదిలీ కోసం కనీసం మూడు సంవత్సరాలు సర్వీస్ ఉండాలని, ఉద్యోగ జీవితంలో కేవలం రెండుసార్లు మాత్రమే రిక్వెస్ట్ ట్రాన్స్ఫర్ కి అవకాశం ఇవ్వడాన్ని,మ్యూచువల్ ట్రాన్స్ఫర్ కు 10 సంవత్సరాలలోపు సంబంధిత ఏరియాలో పనిచేసిన అనుభవం ఉండకూడదన్న నిబంధనలను వ్యతిరేకిస్తూ అభ్యంతరం వ్యక్తం చేసారు. ఈ విధానాలు ఉద్యోగులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని, కుటుంబ జీవితం, ఉద్యోగ భద్రతపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయని పేర్కొన్నారు. అంతేగాక ఈ నిబంధనలు సంస్థ ఉత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉందని కార్మికుల మనోభావాలను గౌరవించకుండా గుర్తింపు సంఘాలతో సంప్రదించకుండా తీసుకొచ్చిన ఈ సర్క్యులర్ ను ఐఎన్టీయూసీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ కె. ఆల్బర్ట్ , కేజీఎం ఏరియా ఐఎన్టియుసి ఉపాధ్యక్షులు ఎం. డి. రజాక్, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు ఎస్. పీతాంబర్ రావు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు పోశం శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైసింగ్ సెక్రటరి ఎస్. కే. గౌస్, సీనియర్, ఎస్ అండ్ పీసి పిట్ సెక్రటరీ జల్లారపు శ్రీనివాస్, సీనియర్ ఐఎన్టీయూసీ నాయకులు ఎస్. మధుసూదన్ రావు (చిన్ని), తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం 22, మే, 2025

## జయశంకర్ గ్రౌండ్‌లో సమస్యలను పరిష్కరించాలి

### ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో రుద్రంపూర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మంగళవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి కోరారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ 11 ఏరియాలలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా లో ఫ్లడ్ లైట్స్, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు. జయశంకర్ గ్రౌండ్‌లో పార్కింగ్ లేకపోవడం వల్ల గ్రౌండ్లోకి వెహికల్స్ రావడం వల్ల వాకర్స్, స్పోర్ట్స్ మెన్ లకు ఇబ్బంది అవుతున్నదన్నారు. గతంలో రిప్రజెంటేషన్ చేసిన విధంగా ఏదైతే క్రికెట్, గ్రాస్ గ్రౌండ్ ఏర్పాటు చేసినట్లే అదేవిధంగా అథ్లెటిక్స్ కోసం రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పుడు జరుగుతున్న గ్రాస్ పనులతో పాటు వెహికల్ పార్కింగ్, వాకింగ్ రన్నింగ్ ట్రాక్లు కూడా ఏర్పాటు చేయాలని గ్రౌండ్లో స్టేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్, పి.సి, నుండి సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయాలని జీఎం ను కోరినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన జీఎం పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## భట్టి నందినికి స్వాగతం పలికిన మంగీలాల్ నాయక్ దంపతులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ అధినేత భట్టి నందిని ఉమ్మడి ఖమ్మంజిల్లా పర్యటనలో భాగంగా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్ నివాసానికి విచ్చేసారు. మండలంలోని గంగారం తండాలో భట్టి నందినికి మంగీలాల్ దంపతులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం నందిని మంగీలాల్ నివాసంలో తేనెటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికెల వెంకటేశ్వర్లు, లచ్చు నాయక్, నున్న కృష్ణయ్య, గుగులోతు ప్రియాంక, రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణి వర్క్‌షాప్‌లో రక్తపోటుపై అవగాహన సదస్సు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) –** ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో రక్తపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. ఉపేందర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్ లలిత ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు రక్తపోటు నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె రక్తపోటు నియంత్రణకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఉప్పు, కొవ్వు, చక్కెర తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవలని, పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, ఆకుకూరలు వంటివి మేలు చేస్తాయనీ ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ వంటివి చేయాలన్నారు. అధిక బరువు రక్తపోటుకు ప్రధాన కారణమని, మద్యపానం, ధూమపానం మానేయాలని ఈ అలవాట్లు రక్తపోటును తీవ్రతరం చేస్తాయి. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచుతాయనీ, రోజుకు 7-8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరమని, రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని. సొంత వైద్యం చేసుకోవద్దని. ఒకవేళ వైద్యులు మందులు సూచిస్తే, వాటిని క్రమం తప్పకుండా వాడలని, ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చనీ తెలిపారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ బలరాం కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆ ఆదేశాలను అమలు చేస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికులు దురలవాట్లకు దూరంగా ఉండాలని తమ ఆరోగ్యం పట్ల తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ రక్తపోటు కొరకు తమ వర్క్ షాప్ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సంస్థ సి అండ్ ఎండీ బలరాం, జనరల్ మేనేజర్ షాలెం రాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం, వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా ఓట్ ఆఫ్ థాంక్స్ చెబుతూ, కార్మికులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్‌మెన్‌లు నాగమోహన్, వెంకట్రామ్, రవి, సీనియర్ కార్మికులు, అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణి భవిష్యత్తుకు యువతరం, అధికారులు బాసటగా నిలవాలి






### మూడేళ్లలో అనుభవజ్ఞులైన అధికారులందరి పదవీ విరమణ

### యువ అధికారులకు సింగరేణి భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహన, ఆచరణ అత్యవసరం

### సింగరేణి చరిత్రలో తొలిసారిగా 762 మంది మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లలకు ఎండీ ఎన్.బలరామ్ దిశా నిర్దేశం

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో రానున్న మూడేళ్లలో అనుభవజ్ఞులైన సీనియర్ అధికారులు పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో యువ సింగరేణి అధికారులు ఇప్పటి నుండే సంస్థ ఆర్థిక స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికలు, వ్యాపార విస్తరణ చర్యలపై అవగాహన కలిగిఉండాలని, సంస్థ భవిష్యత్తుకు బాసటగా నిలవాలని సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న ద్వితీయ, తృతీయ శ్రేణి అధికారులైన మేనేజర్లు, డిప్యూటీ జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కర్తవ్య ప్రబోధం చేశారు. అన్ని ఏరియాల నుండి వివిధ విభాగాలకు చెందిన సుమారు 762 మంది ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఛైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు వివిధ విభాగాల ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ప్రస్తుత బొగ్గు ధర దేశంలో ఏ ఇతర బొగ్గు కంపెనీల కన్నా చాలా ఎక్కువగా ఉందని, కనుక వినియోగదారులు తక్కువ ధరకు బొగ్గు లభించే వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చాలా ప్రమాదకరం కనుక కనీసం టన్నుకు వెయ్యి రూపాయలు తగ్గించే విధంగా సింగరేణి వ్యాప్తంగా ఉత్పాదకత పెంచాలని, ఉత్పత్తి వ్యయం తగ్గించాలని, ఇందుకు యువ అధికారులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాత గనులు కొన్ని మూతబడుతున్న నేపథ్యంలో, ఒడిశాలోని నైనీ బ్లాకు, కొత్తగూడెంలో వికేఓసి, ఇల్లందులో జే కే ఓసి, బెల్లంపల్లిలో గోలేటి ఓసిల నుండి ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి ప్రారంభించనున్నామని, తద్వారా 20 మిలియన్ టన్నుల అదనపు ఉత్పత్తి సాధించగలమని ధీమా వ్యక్తం చేశారు. కనుక ఈ ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల లక్ష్యాలు సాధించే అవకాశం ఉందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలలో కూడా బొగ్గు బ్లాకులు చేపట్టడానికి సింగరేణి సంస్థ ముమ్మరంగా ప్రయత్నిస్తోందన్నారు. కానీ రానున్న కాలంలో సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి పైనే ఆధారపడి మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. పర్యావరణ ఆంక్షలు, బొగ్గు నిల్వల తరుగుదల వల్ల మరో 20 ఏళ్లలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోతుందని, తద్వారా బొగ్గు ఉత్పత్తి కూడా తగ్గుతుందన్నారు. కనుక సింగరేణి సంస్థ కీలక ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి అడుగు పెట్టాలని నిర్ణయించిందని, కేంద్ర ప్రభుత్వం కూడా కీలక ఖనిజాల ఉత్పత్తిదారులకు సంపూర్ణ ప్రోత్సాహం ఇస్తున్నందువల్ల ఈ రంగంలో సింగరేణి మంచి అవకాశాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఇతర ఖనిజాల ఉత్పత్తి రంగంలోకి కూడా సింగరేణి అడుగుపెడుతోందని, దీనికోసం మూడు ఏజెన్సీలను కూడా నియమించుకోవడం జరిగిందన్నారు. అవసరమైతే ఇతర కంపెనీలతో కలిసి జాయింట్ వెంచర్ గా కూడా ఈ రంగాల్లో ముందుకు వెళ్తామన్నారు. ఇప్పటికే సింగరేణి ఓవర్ బర్డెన్ నుంచి ఇసుక తయారీ యూనిట్లను ఏర్పాటు చేసిందని, అలాగే ఫ్లై యాష్ నుండి, కార్బన్ డయాక్సైడ్ నుండి ఇతర ఉత్పత్తులు సాధించడానికి రంగం సిద్ధమైందన్నారు. దీనికి ముందస్తుగా సింగరేణి ప్రాంతంలో జియో కెమికల్ లేబరేటరీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వారు 20వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారని, దీనిలో సింగరేణి కనీసం నాలుగు నుంచి ఐదు వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పూనుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదనను 800 మెగావాట్ల కొత్త ప్లాంట్ ఏర్పాటు ద్వారా 2000 మెగావాట్లకు పెంచుతున్నామని, ఒడిశాలో మరో 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తద్వారా రాష్ట్రంలో అత్యధిక థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సంస్థగా సింగరేణి నిలవబోతుందన్నారు. సింగరేణి బహుముఖ విస్తరణ చర్యల పైన, ఆర్థిక స్థితిగతుల పైన భవిష్యత్తులో సింగరేణికి నాయకత్వం వహించనున్న నేటి యువ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలన్న ఉద్దేశంతోటే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ల ద్వారా వివిధ విషయాలను లోతుగా వివరించారు. ఆ తరువాత ఏరియాల నుండి యువ అధికారులు తమ సలహాలను, సూచనలను, సందేహాలను కూడా వ్యక్తం చేశారు. డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, జీఎం సి పి పి, మనోహర్, కార్పోరేట్ జీఎం లు, వివిధ విభాగాల అధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం మార్కెటింగ్ ఎన్.వి.రాజశేఖర్ రావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.